# హర్మ్యాల నగరం..

## కేసీఆర్ (నిర్మాణ శిల్పి)

కలల తెలంగాణ పునర్నిర్మాణంలోనే కాదు.. కట్టడాల పునరుద్ధరణలో, కొత్త భవంతుల విషయంలో కూడా కేసీఆర్ అభిరుచి కనిపిస్తుంది. రాజసాన్ని ఒలకబోసేలా సెక్రటేరియట్ సౌధం, అమరవీరుల స్మారకం నిర్మించారు. అంతెత్తు అంబేద్కర్ విగ్రహాన్ని సాకారం చేశారు. నేరగాళ్లపై డేగకన్ను వేసే కమాండ్ కంట్రోల్ సెంటర్, సమీకృత కలెక్టరేట్ భవనాలు, కేబుల్ వంతెనలు ఆయన వినూత్న ఆలోచనలే.





## మీర్ ఉస్మాన్ అలీఖాన్ (హైదరా'బాద్‌షా')

హైదరాబాద్ రాష్ట్రంలో చారిత్రక కట్టడాల నిర్మాతగా నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ సుప్రసిద్ధులు. దక్కన్ ప్రాంతంలో తొలి దవాఖాన ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌ను కట్టించింది ఈయనే. మంచి ఆరోగ్య సేవలతోనే హైదరాబాద్ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని నిజాం నమ్మేవారు. హైదరాబాద్‌లోని ఎస్బీఐ, హైకోర్టు, బేగంపేట ఎయిర్‌పోర్టు నిర్మాత కూడా ఉస్మాన్ అలీఖానే. 1937నాటి 'టైమ్' మ్యాగజైన్ ఆయన్ని 'ద రిచెస్ట్ మ్యాన్ ఇన్ ద వరల్డ్' అని అభివర్ణించింది. నిజాం ఖజానాలో అపార నిధి నిక్షేపాలు ఉండేవి. వాటి విలువ రూ. 17.47 లక్షల కోట్లని ప్రస్తుత అంచనా.

# కొత్తకు జాతర

## కేసీఆర్ (బెస్ట్ ఇన్నోవేటర్)

కేసీఆర్ సమర్థుడైన పాలకుడే కాదు, ఉత్తమ ఆవిష్కర్త కూడా. కాబట్టే, ఐటీ కంపెనీల అవసరాలకు తగిన మానవ వనరులను సృష్టించడంతోపాటు యువతలోని ఆంత్రప్రెన్యూర్‌షిప్‌ను తట్టిలేపడమే ధ్యేయంగా టీ-హబ్, వీ-హబ్, ఐటీ-హబ్ వంటి ఐడియా కార్ఖానాలకు ఊపిరి పోశారు. యువత భవితకు హైదరాబాద్ భరోసా ఇస్తున్నదంటే కారణం కేసీఆర్ ముందుచూపే. బీఆర్ఎస్ పాలనలో తీసుకొన్న విప్లవాత్మకమైన నిర్ణయాల ఫలితంగా దిగ్గజ కంపెనీలు వరుస కట్టాయి. దేశంలో ప్రతి మూడు కొత్త ఉద్యోగాల్లో ఒకటి హైదరాబాద్ నుంచే వస్తున్నదని మానవ వనరుల నిపుణులూ చెబుతున్నారు. పాలకుడు ఆవిష్కర్త అయితేనే ఇలాంటి అద్భుతాలు సాధ్యం.





## ఫ్రెడరిక్ టర్మన్ (ఫాదర్ ఆఫ్ సిలికాన్ వ్యాలీ)

ఆవిష్కరణలకు అడ్డాగా నిలిచే సిలికాన్ వ్యాలీ (అమెరికా) నిర్మాతగా ఫ్రెడరిక్ టర్మన్ పేరే చెబుతారు. వృత్తిరీత్యా ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ అయిన ఫ్రెడరిక్‌కు ఆవిష్కరణల పట్ల అంతులేని ఆసక్తి. ఆవిష్కర్తలైన యువతీయువకుల చేతుల్లోనే ప్రపంచ భవిష్యత్తు ఉన్నదని గ్రహించిన ఆయన.. నార్దర్న్ కాలిఫోర్నియాలో (ప్రస్తుత సిలికాన్ వ్యాలీ) ఇన్నోవేటివ్ ప్రోగ్రామ్స్ నిర్వహించేవారు. విద్యార్థులకు పరిశోధనలపై ఆసక్తి కలిగించడానికి చిన్నచిన్న బహుమతులు ఇచ్చేవారు. యూనివర్సిటీ ఇచ్చే కొద్దిపాటి వేతనాన్నీ దీనికే వెచ్చించేవారు. కాలక్రమేణా అక్కడ నాలెడ్జ్ సెంటర్ ఏర్పడింది. టెక్ అడ్డాగా మారింది. సిలికాన్ వ్యాలీగా ప్రసిద్ధి గాంచింది.